సీటింగ్ అరేంజ్‌మెంట్స్-3

ఆరుగురు గాని, ఎనిమిది మంది వ్యక్తులు గాని ఒక రౌండ్ టేబుల్ చుట్టూ ఏ విధంగా కూర్చు న్నారో తెలుసుకోవడానికి కొన్ని ఆధారాలు ఇచ్చి, వాటి ఆధారంగా కనీసం రెండు లేదా మూడు ప్రశ్నలు అడగవచ్చు.

ఇలాంటి ప్రశ్నలు వచ్చినప్పుడు ఇచ్చిన డేటాను చదివి విశ్లేషించి ఒక పటం వేయాలి. దీని ఆధారంగా సమాధానాలు సాధించవచ్చు.

ఉదాహరణలు

I. ఎనిమిది మంది రాజకీయ ప్రముఖులు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, చిరంజీవి, కె.సి.ఆర్., జయప్రకాశ్ నారాయణ, దత్తాత్రేయ, రాఘవులు, దేవేందర్ గౌడ్‌లు ఒక సమావేశంలో రౌండ్ టేబుల్ చుట్టూ కింద చెప్పిన విధంగా కూర్చున్నారు.

వైఎస్సార్ ఎదురుగా చంద్రబాబు నాయుడు, చిరంజీవి ఎదురుగా కె.సి.ఆర్. కూర్చున్నారు. వైఎస్సార్‌కు కుడివైపు దత్తాత్రేయ, చంద్రబాబు నాయుడుకు కుడివైపు దేవేందర్ గౌడ్ కూర్చు న్నారు. దత్తాత్రేయ, రాఘవులు మధ్యలో చిరంజీవి కూర్చున్నారు. అయితే

1. వైఎస్సార్‌కు ఎడమవైపున ఎవరు కూర్చున్నారు?

ఎ) జయప్రకాశ్ నారాయణ

బి) దత్తాత్రేయ

సి) చంద్రబాబు నాయుడు

డి) చిరంజీవి

2. చిరంజీవికి ఇరువైపులా కూర్చున్నది ఎవరు?

ఎ) దత్తాత్రేయ, వైఎస్సార్

బి) దత్తాత్రేయ, రాఘవులు

సి) వైఎస్సార్, చంద్రబాబు నాయుడు

డి) కె.సి.ఆర్, దత్తాత్రేయ

3. దత్తాత్రేయ ఎదురుగా కూర్చున్నది ఎవరు?

ఎ) కె.సి.ఆర్ బి) చిరంజీవి

సి) దేవేందర్ గౌడ్ డి) రాఘవులు

4. చంద్రబాబు ఎవరెవరి మధ్యలో కూర్చున్నాడు?

ఎ) చిరంజీవి, వైఎస్సార్

బి) వైఎస్సార్, రాఘవులు

సి) కె.సి.ఆర్., దేవేందర్ గౌడ్

డి) రాఘవులు, దేవేందర్ గౌడ్

5. కె.సి.ఆర్.కు కుడివైపున కూర్చున్నది ఎవరు?

ఎ) దేవేందర్ గౌడ్


బి) జయప్రకాశ్ నారాయణ

సి) రాఘవులు


డి) చిరంజీవి

ఇలాంటి ప్రశ్నలు వచ్చినప్పుడు ముందుగా పటం వేసి సమస్యలో ఇచ్చిన సూచనల అనుసారం వీరిని కూర్చోబెట్టాలి. ఈ సూచనలలో మొదట ఏదోఒక సూచనను తీసుకొని, దాని ఆధారంగా వారి ని మనకిష్టమైన స్థలంలో కూర్చో బెట్టాలి. ఆ తర్వాత కూర్చున్న వారి ఆధారంగా, సూచనలను పాటిస్తూ మిగతావారిని కూర్చోబెట్టాలి.


- ముందుగా వైఎస్సార్‌కు ఎదురుగా చంద్రబాబు నాయుడు కూర్చున్నారు. సూచన ఆధారంగా వారిని కూర్చోబెట్టాలి.




- రెండో సూచన–చిరంజీవికి ఎదురుగా కె.సి.ఆర్. అని ఇచ్చారు. కానీ వీరిద్దరూ వైఎస్సార్, చంద్రబాబులకు ఎటువైపు కూర్చున్నారో తెలియదు.
- మూడో సూచన– వైఎస్సార్‌కు కుడివైపు దత్తాత్రేయ, చంద్రబాబుకు కుడివైపున దేవేందర్ గౌడ్ కూర్చున్నారు.




- నాలుగో సూచన–దత్తాత్రేయ, రాఘవులు మధ్యలో చిరంజీవి కూర్చున్నారు.



● రెండో సూచన–చిరంజీవికి ఎదురుగా కె.సి.ఆర్ కూర్చున్నాడు.



● ఎనిమిది మంది రాజకీయ ప్రముఖుల్లో ఒక వ్యక్తి జయప్రకాశ్ మిగిలిపోయారు. ఒక సీటు ఖాళీగా ఉంది. ఆ సీట్లో అతనిని కూర్చోబెట్టాలి.



ఈ విధంగా ఎనిమిది మంది ప్రముఖులను వారి వారి స్థానాల్లో కూర్చోబెట్టాక ప్రశ్నలను సులభంగా చేయవచ్చు.

పై ప్రశ్నలకు సమాధానాలు

1) ఎ 2) బి 3) సి 4) డి 5) బి

II. ఎనిమిది మంది సినీ ప్రముఖులు చిరంజీవి, కమల్‌హాసన్, మహేష్, నాగార్జున, రమ్యకృష్ణ, త్రిష, నయనతార, భూమికలు ఒక రౌండ్ టేబుల్ చుట్టూ కింద చెప్పిన విధంగా కూర్చున్నారు.

1. ఇద్దరు ఆడవారు కానీ, ఇద్దరు మగవారు కానీ పక్క పక్కన కూర్చోలేదు.

2. చిరంజీవి ఎదురుగా మహేష్, రమ్యకృష్ణ ఎదురుగా భూమిక కూర్చున్నారు.

3. చిరంజీవికి ఎడమవైపున రమ్యకృష్ణ కూర్చుంది.

4. చిరంజీవి నాగార్జునకు మధ్యలో నయనతార కూర్చున్నారు. అయితే

6. ఎవరెవరి మధ్యలో చిరంజీవి కూర్చున్నారు?

ఎ) రమ్యకృష్ణ, నయనతార

బి) నాగార్జున, కమల్‌హాసన్

సి) భూమిక, త్రిష

డి) నయనతార, త్రిష

7. నయనతార ఎదురుగా ఎవరు కూర్చున్నారు?

ఎ) నాగార్జున బి) భూమిక

సి) త్రిష డి) రమ్యకృష్ణ

8. కమల్‌హాసన్‌కు కుడివైపున ఎవరు కూర్చున్నారు?

ఎ) నయనతార బి) మహేష్

సి) భూమిక డి) రమ్యకృష్ణ

9. మహేష్‌కు ఇరువైపుల కూర్చు న్నది ఎవరు?

ఎ) నయనతార, భూమిక

బి) భూమిక, త్రిష

సి) త్రిష, రమ్యకృష్ణ

డి) రమ్యకృష్ణ, నయనతార


10. నాగార్జునకు కుడివైపున కూర్చున్నది ఎవరు?

ఎ) భూమిక బి) నయనతార

సి) రమ్యకృష్ణ డి) త్రిష

పై ప్రశ్నను విశ్లేషిస్తూ సూచనల ఆధారంగా వారిని కూర్చోబెడుతూ పటం గీయాలి. వారిని వారి వారి

స్థానాల్లో కూర్చోబెడితే కిందివిధంగా ఉంటుంది.



పై ప్రశ్నలకు సమాధానాలు

6) ఎ 7) సి 8) డి 9) బి 10) ఎ

III. A, B, C, D, E, F అనే ఆరుగురు మిత్రులు ఒక రౌండ్ టేబుల్ చుట్టూ కింద చెప్పిన విధంగా కూర్చున్నారు.

F, Bల మధ్యలో D కూర్చున్నాడు. Dకి ఎడమవైపు రెండో స్థానంలో A, Eకి కుడి స్థానంలో A ఉన్నారు. అయితే

1. Aకి ఎదురుగా ఉన్నది ఎవరు?

ఎ) B బి) C సి) E డి) D

2. Dకి ఎదురుగా ఉన్నది ఎవరు?

ఎ) A బి) C సి) B డి) E

సమాధానాలు

1) ఎ 2) బి

నేటి చిట్కా

ఏదైనా ఒక సంఖ్య ఒకట్ల స్థానంలో 5 ఉంటే, వాటి వర్గాలు తెలుసుకోవాలంటే, ముందుగా పదుల

స్థానంలో ఉన్న సంఖ్యను, దాని తర్వాత సంఖ్యతో గుణించి, ఆ లబ్ధం తర్వాత చివరలో 25 రాయాలి.

ఉదా: $35^2 = 3\times (3+1) /25=3\times4 /25 = 1225$

$45^2 = 4 \times 5 /25 = 2025$

$55^2 = 3025$

$65^2 = 4225$

$75^2 = 5625$

$85^2 = 7225$

$95^2 = 9025$